క్లుప్తంగా

చదువుతో పాటు ఆరోగ్యం ముఖ్యం



వద్దిపర్రులో ఆరోగ్య సదస్సులో మాట్లాడుతున్న సీహెచ్‌ఓ మేడిది అనిత

పోడూరు: విద్యార్థులకు చదువుతో పాటు ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యమని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్(సీహెచ్‌ఓ) మేడిది అనిత అన్నారు. వద్దిపర్రు లో వెల్‌నెస్ సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం యూపీస్కూలులో విద్యార్థులకు ఆరోగ్య సదస్సు నిర్వహించారు. సదస్సులో సీహెచ్‌ఓ అనిత మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల్లో కొంతమందికి రక్తహీనత సమస్యలు ఉంటున్నాయన్నారు. విద్యార్థులకు తరచు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించాలన్నారు. రక్తహీనత రాకుండా పాటించాల్సిన ఆహారపు అలవాట్లను వివరించారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం రమ, ఆశా కార్యకర్తలు విజయలక్ష్మి, నిర్మలకుమారి, విమల కుమారి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలపాలిట వరం



సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న చీఫ్ విప్ ప్రసాదరాజు

నరసాపురం రూరల్: సీఎం సహాయనిధి పేదలపాలిట వరం అని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శుక్రవారం ఆయన నరసాపురం మండలంలోని చినలంక గ్రామంలో ఇటీవల అనారోగ్యానికి గురై వైద్యం చేయించుకున్న గ్రామానికి చెందిన ఒడుగు లక్ష్మీదుర్గ కు మంజూరైన సీఎం సహాయనిధి రూ.80వేల చెక్కును అందజేశారు. అనంతరం ఇటీవల అనారోగ్యానికి గురై వైద్యం చేయించుకుని వచ్చి కోలుకుంటున్న వేములదీవి గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు మురాల స్వామయ్య, ఆకుల పెద్దిరాజు తదితరులను కూడా పరామర్శించారు.

వైభవంగా లీలా కల్యాణం



లీలా కల్యాణం చేస్తున్న పురోహితులు

పాలకొల్లు సెంట్రల్: పంచారామక్షేత్రం శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో గురువారం రాత్రి సూర్య నమస్కారాలు, చండీహోమం, లీలాకల్యాణం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పురోహితులు మద్దూరి సూరిబాబు బ్రహ్మత్వంలో ఈ పూజా కార్యక్రమాలను జరిపించారు. కార్తీకమాసం సందర్భంగా నెలవారి అభిషేకాలు చేయించుకునే భక్తులు ఈ పూజా కార్యక్రమాలు చేయించినట్లు సూరిబాబు తెలిపారు. ఆలయ అభిషేక పండిట్ భమిడపాటి వెంకన్న తదితరులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

లక్ష్యాలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు



ఆగర్రులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మేకా రామకృష్ణ

పాలకొల్లు అర్బన్: ఖరీఫ్ సీజన్‌లో లక్ష్యాలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు చేయాలని సొసైటీ త్రిసభ్య కమిటీ అధ్యక్షుడు మేకా రామకృష్ణ సూచించారు. పాలకొల్లు మండలం ఆగర్రు సొసైటీలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి సిబ్బంది పలు సూచనలు చేశారు. రైతు భరోసా కేంద్ర సిబ్బంది, వ్యవసాయ సిబ్బంది, రెవెన్యూ అధికారుల సమన్వయంతో ధాన్యం కొనుగోలు చేయాలని, రైతులకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఎగుమతులు, దిగుమతుల వద్ద రైతులకు ఏవిధమైన జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని రామకృష్ణ సూచించారు. సొసైటీ త్రిసభ్య కమిటీ సభ్యులు కండిబోయిన శివనారాయణ, దేవ జోసఫ్‌రాజు, సీఈఓ కడియాల కృష్ణ కిషోర్ పాల్గొన్నారు.

చినకాపవరం ఘటనలో ఐదుగురి అరెస్టు

ఆకివీడు: మండలంలోని చినకాపవరం గ్రామంలో దళితులపై దాడి జరిగిన సంఘటన కేసులో ఐదుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై బి.నాగబాబు శుక్రవారం చెప్పారు. గ్రామానికి చెందిన పోతుల సుబ్బారావు, సనా సాయి కుమార్, కేశిరెడ్డి దుర్గా ప్రశాంత్, నాతిరెడ్డి ఉమా నాగ మహేశ్వరరావు, నరుకుల వెంకట సాయి దుర్గలను అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు చెప్పారు. ఇదే ఘటనలో గతంలో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసిన విషయం విదితమే.

అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ పథకాలు



నరసాపురం: శ్రీహరిపేట సచివాలయం వద్ద ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు



యలమంచిలి: అబ్బిరాజుపాలెంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు



పాలకొల్లు అర్బన్: ఆగర్రులో అభివృద్ధి సూచిక బోర్డును ప్రారంభిస్తున్న సర్పంచ్ సాకా గంగారత్నం



మొగల్తూరు: జగన్నాథపురంలో సంక్షేమ, అభివృద్ధి ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న ప్రజా ప్రతినిధులు



పెనుగొండ: ఆచంట మండలం అయోధ్యలంకలో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేస్తున్న దృశ్యం



పోడూరు: జిన్నూరులో సంక్షేమ పథకాలు వివరిస్తున్న నాయకులు



పెనుమంట్ర: ఆలమూరులో మాట్లాడుతున్న ఎంపీటీసీ సభ్యురాలు కర్రి అనురాధ

నరసాపురం: కుల, మత, ప్రాంత, పార్టీ విభేదాలు లేకుండా కేవలం అర్హతే ప్రామాణికంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతీ పేదవాడికి అందిస్తున్నారని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శుక్రవారం వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని పట్టణంలోని 1,2 వార్డులకు సంబంధించి శ్రీహరిపేట సచివాలయం వద్ద నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ముదునూరి మాట్లాడుతూ మన భవిష్యత్ బాగుండాలంటే ఏపీకి మళ్లీ వైఎస్ జగన్‌మోహనెడ్డి ముఖ్యమంత్రి కావాలని చెప్పారు.అనంతరం ప్రభుత్వ పథకాల వివరాలతో కూడిన ఫ్లెక్సీను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ,మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు బూసరపు జయ, కౌన్సిలర్లు వైకేఎస్, సిర్రా కాంతమ్మ, జిలెల్ల దిలీప్, వంగా కన్నా, గోరు సత్తిబాబు, కావలి నాని, పతివాడ పద్మ, ద్వారా ప్రకాష్, బొంతు రాజశేఖర్, మల్లాడి బుజ్జి, కేసరి గంగరాజు, నాయకులు దిడ్ల రామకృష్ణ, నల్లి జయరాజు, కేసీఆర్ పాల్గొన్నారు.

జగనన్న పాలనలో విప్లవాత్మక మార్పులు

యలమంచిలి: పరిపాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) చెప్పారు. అబ్బిరాజుపాలెం గ్రామంలోని సచివాలయం వద్ద శుక్రవారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముందుగా అబ్బిరాజుపాలెం గ్రామంలో ఈ నాలుగున్నరేళ్లలో ప్రత్యక్ష నగదు బదలీలో 25 పథకాల ద్వారా రూ.12.45 కోట్లు, పరోక్ష నగదు బదలీలో మరొక 8 పథకాల ద్వారా రూ.4.78 కోట్లు, గ్రామాభివృద్ధికి రూ.2.62 కోట్లు వెరసి మొత్తం రూ19.85 కోట్లు ఖర్చు చేసినట్లు వివరిస్తూ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన బోర్డులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ కామిశెట్టి సాయిబాబు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాతూరి బుచ్చిరాజు ఏపీయూఎఫ్‌ఐడీసీ డైరెక్టర్ వనం సత్య కల్యాణి, సర్పంచ్‌ల చాంబర్ మండల అధ్యక్షుడు వల్లభు సాయి వెంకట నరసింహారావు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గాడి దుర్గాప్రసాద్, నాయకులు శిరిగినీడి దొరబాబు పాల్గొన్నారు.

పాలకొల్లులో..

పాలకొల్లు అర్బన్: దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు కాని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో గత నాలుగున్న సంవత్సరాలుగా పేద, మధ్య తరగతి వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని గ్రామ సర్పంచ్ సాకా గంగారత్నం చెప్పారు. పాలకొల్లు మండలం ఆగర్రు గ్రామ సచివాలయ ఆవరణలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో సర్పంచ్ గంగారత్నం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నాలుగేళ్లుగా ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమాన్ని వివరించే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో సొసైటీ త్రిసభ్య కమిటీ అధ్యక్షుడు మేకా రామకృష్ణ, పార్టీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు, ఎం.మైఖేల్‌రాజు, పానుకుమట్ల వీరాస్వామి, సాకా కమలాకర్, కండిబోయిన శివన్నారాయణ, వెలిగట్ల శ్రీనివాస్, అడిదెల సుధాకర్, కప్పల కోటేశ్వరరావు, పేరూరి సన్నిబాబు పాల్గొన్నారు. అలాగే పాలకొల్లు పట్టణంలోని వీవర్స్‌కాలనీ సచివాలయం వద్ద శుక్రవారం దెందులూరు పార్టీ పరిశీలకుడు యడ్ల తాతాజీ ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, సచివాలయ కన్వీనర్ మోర్త గిరీష్, వార్డు ఇన్‌చార్జ్ పిల్లా శ్రీనివాస్, శిడగం కిరణ్, పార్టీ నాయకులు రావి నాగేశ్వరరావు, జోగి వెంకటేశ్వరరావు, నంబూరి పవన్ కుమార్ పాల్గొన్నారు.

మొగల్తూరులో...

నరసాపురం రూరల్: రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సరికొత్త చరిత్ర సృష్టిస్తున్నారని జెడ్పీటీసీ సభ్యుడు రాధాకృష్ణ అన్నారు. మొగల్తూరు మండలంలోని జగన్నాథపురం గ్రామ సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఆయా గ్రామాల ప్రగతి నివేదిక ఫ్లెక్సీలను ఆయన ఆవిష్కరించి, అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి ప్రసాదరాజు, తన్నీడి గిరి, శివాజీరాజు, సుబ్బరాజు, రేవు రాంబు, రేవు నారాయణమూర్తి, తణుకుల వాసు, సత్యనారాయణ, ఏసు, రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే ఇంటింటికీ సంక్షేమం

పెనుగొండ: సంక్షేమ పథకాలు అమలులో దేశానికూ దిక్సూచిగా నిలిచిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తోనే రాష్ట్రంలో భవిష్యత్‌లోనూ ఇంటింటికీ సంక్షేమం పారదర్శకంగా అందుతుందని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు గొల్లపల్లి బాలకృష్ణ అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆచంట మండలం అయోధ్యలంకలో నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కడలి కృష్ణవేణి, ఎంపీటీసీ సభ్యుడు కె.శ్రీను, ఏఎంసీ డైరక్టరు ఎం.సత్యనారాయణ, బూత్ కన్వీనరు వి.శ్రీను, బయ్యో దాసు, బి.వెంకటరత్నం, సుబ్బారావు పాల్గొన్నారు.

చినమల్లంలో...

వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని పెనుగొండ మండలం చినమల్లంలో శుక్రవారం నిర్వహించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఆచంట నియోజకవర్గంలో మాజీ ంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజులు అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధిలను వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు పిల్లి రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి దంపనబోయిన బాబూరావు, జేఏసీ మండల కన్వీనరు సాక సుబ్రమ్మణ్యం, జిల్లా నాయకులు పోడూరి రామయ్య, మండల ఎస్సీ సెల్ కన్వీనరు పలివెల శ్రీను, బీసీ సెల్ కన్వీనరు కాసాని శ్రీను, లీగల్ సెల్ కన్వీనరు సరేళ్ల లాజరస్, డీఆర్‌సీ రాజు, గంద్రేటి అప్పారావు పాల్గొన్నారు.

పోడూరులో..

పోడూరు: సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలోనే పేదలకు సంక్షేమ పథకాలు వరాలుగా అందుతున్నాయని రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న అన్నారు. జిన్నూరులో శుక్రవారం సర్పంచ్ జమ్ము బేబీ మహాలక్ష్మి అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సచివాలయ పరిధిలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక అమలు చేసిన సంక్షేమ పథకాలు, లబ్ధి వివరాలతో డిస్‌ప్లే ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, సొసైటీ చైర్మన్ డీటీడీసీ బాబు, జేసీఎస్ కన్వీనర్ బళ్ల రాజశేఖర్, ఏఎంసీ డైరెక్టర్ జమ్ము మృత్యుంజయరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు భూపతిరాజు సూర్పరాజు పాల్గొన్నారు. అలాగే పండితవిల్లూరులో జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు ఆధ్వర్యంలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ ఇళ్ల లక్ష్మీచంద్రిక శ్రీనివాస్, మండల కన్వీనర్ పిల్లి నాగన్న, జేసీఎస్ కన్వీనర్ పైడి ఏసుబాబు, సొసైటీ చైర్మన్ గెద్దాడ ఏకలవ్య, ఏపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరావు, ఎంపీటీసీ ఇందుకూరి సూర్యకాంతం, ఇందుకూరి వరహాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలమూరులో...

పెనుమంట్ర: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో ఆలమూరు గ్రామంలో రూ.23.40 కోట్లతో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజుకే దక్కుతుందని మార్టేరు ఎంపీటీసీ సభ్యురాలు కర్రి అనురాధా అన్నారు. ఆలమూరు గ్రామంలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ మేడపురెడ్డి వెంకటరమణ త్రిమూర్తులు అధ్యక్షతన జరిగిన సభలో ముందుగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల డిస్‌ప్లేబోర్డును ఉపసర్పంచ్ కొవ్వూరు సుబ్బిరెడ్డి ఆవిష్కరించారు. ఎంపీటీసీ సభ్యురాలు పలివెల ఆశాలత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ కొవ్వూరి చిన్నారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు ద్వారంపూడి వెంకటనారాయణరెడ్డి, నాయకుడు పెన్మెత్స విశ్వనాథరాజు పాల్గొన్నారు.

మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు



సత్యనారాయణపురం మహిళలతో మాట్లాడుతున్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

పాలకొల్లు అర్బన్: మండలంలోని భగ్గేశ్వరం శివారు సత్యనారాయణపురం ప్రజల మంచినీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తానని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి) హామీ ఇచ్చారు. ఆ గ్రామానికి చెందిన పలువురు మహిళలు శుక్రవారం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గుడాల గోపిని కలిసి మంచినీటి సమస్యను వివరించారు. దీంతో ఆయన స్పందించారు. తాత్కాలికంగా పాలకొల్లు నుంచి ట్యాంకర్ల ద్వారా మంచినీరు సరఫరాకి చర్యలు తీసుకున్నారు. సత్యనారాయణపురం హేబిటేషన్ లంకలకోడేరు, భగ్గేశ్వరం గ్రామాలకు సంబంధించింది కావడంతో కార్యదర్శులు లింగం సత్యనారాయణ, దూనబోయిన శ్రీనివాస్‌లతో మాట్లాడారు. పైపు లైన్ నాన్ ఫిట్ సమస్య కారణంగా మంచినీరు సరఫరాకి ఆటంకం ఏర్పడినట్లు వారు వివరణ ఇచ్చారు. అంతేకాకుండా ప్రస్తుతం భగ్గేశ్వరం నుంచి మంచినీరు సరఫరా చేస్తున్నామని, భవిష్యత్‌లో లంకలకోడేరు ట్యాంక్ నుంచి సరఫరా చేయడానికి విద్యుత్ మోటార్ అంచనాలు సిద్ధం చేశామన్నారు. మంచినీటి సమస్య ఏ గ్రామంలో తలెత్తినా ఆ గ్రామ కార్యదర్శులు స్పందించాలని గుడాల గోపి సూచించారు. రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వనుం సత్య కల్యాణి, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పెచ్చెట్టి శ్రీనివాస్, పార్టీ నాయకులు జోగి శ్రీనివాస్, గంట గోవింద్ పాల్గొన్నారు.

లేగదూడలను శాస్త్రీయ పద్ధతిలో పోషించాలి



గుమ్మలూరులో లేగదూడల ప్రదర్శనను తిలకిస్తున్న నాయకులు

పోడూరు: లేగదూడలను శాస్త్రీయ పద్ధతిలో పోషించాలని వెటర్నరీ ఈఓ జేసురత్నం పిలుపునిచ్చారు. గుమ్మలూరు గ్రామంలో గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ సౌజన్యంతో లేగ దూడల ప్రదర్శన పోటీలు నిర్వహించారు. 35 లేగదూడలు ప్రదర్శనలో పాల్గొన్నాయి. అనంతరం ప్రదర్శనలో పాల్గొన్న లేగదూడల యజమానులకు జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, గ్రామసర్పంచ్ గొట్టుముక్కల సోనియారమేష్ చేతులమీదుగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, కన్సోలేషన్ బహుమతులు, మెడికల్ కిట్‌లు అందజేశారు. ఈ సందర్భంగా వెటర్నరీ ఈఓ జేసురత్నం మాట్లాడుతూ పశువుల్లో వచ్చే వ్యాధులు పట్ల పాడిరైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పోడూరు సహాయ సంచాలకులు డాక్టర్ పి.జయకర్ జాన్సన్, డాక్టర్ మహేష్‌కుమార్, డి.మాధురి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పిల్లి నాగన్న, జేసీఎస్ కన్వీనర్ పైడి ఏసుబాబు, ఎంపీటీసీలు పోతాబత్తుల శ్రీలక్ష్మీ దుర్గ, అంబటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం



ఎస్.ఇల్లిందలపర్రు సొసైటీ నూతనపాలకవర్గాన్ని అభినందిస్తున్న ఎంపీపీ కర్రి వెంకటనారాయణరెడ్డి

పెనుమంట్ర: రాష్ట్రంలో రైతులు సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని ఎంపీపీ కర్రి వెంకటనారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం ఎస్.ఇల్లిందలపర్రు సొసైటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతుల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించి చిత్త శుద్ధితో అమలు చేస్తున్నారని, మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు రైతులకు, సహకార సంఘాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం అనంతరం సొసైటీ మాజీ అధ్యక్షుడు కర్రి శంకర శ్రీరామరెడ్డితో పాటు నూతన పాలకవర్గ అధ్యక్షులు కొవ్వూరి సూరి భాస్కరరెడ్డి, డైరెక్టర్‌లు రెడ్డి మనోహరం, ఇల్లిందలపర్తి సుబ్బారావులను ఎంపీపీ ఘనంగా సత్కరించారు. సర్పంచ్ వనుం సూర్యనారాయణ, ఉప సర్పంచ్ గొలుగూరి నాగిరెడ్డి, సొసైటీ ఇన్‌చార్జ్ కార్యదర్శి హెచ్‌ఎల్ రమణకుమార్ పాల్గొన్నారు.

విద్య ప్రాధాన్యతను గుర్తించాలి

పాలకొల్లు అర్బన్: ప్రతీ ఆడపిల్ల విద్య ప్రాధాన్యతను గుర్తించి బాగా చదువుకుంటే వారి భవిష్యత్ ఉన్నతంగా తీర్చిదిద్దుకుంటారని హెచ్‌ఎం పి.రాము చెప్పారు. మండలంలోని శివదేవునిచిక్కాల జెడ్పీ హైస్కూల్‌లో ఐసీడీఎస్ పాలకొల్లు ప్రాజెక్టు ఆధ్వర్యంలో బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. బాలికలతో మానవహారం చేయించి, విద్య ప్రాధాన్యతను తెలియజేస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్.మంగ, ఎంఎల్‌హెచ్‌పీ పి.సుజిత పాల్గొన్నారు.

ముందస్తు దాళ్వాపై అవగాహన



పెదపల్లవపాలెం రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్: ముందస్తు దాళ్వా సాగుకు సిద్ధం కావడం ద్వారా నీటి ఎద్దడి సమస్యను అధిగమించవచ్చని మండల వ్యవసాయశాఖ అధికారి ఎస్.అబ్దుల్ రహీం అన్నారు. మొగల్తూరు మండలంలోని పెదపల్లవ పాలెం రైతు భరోసా కేంద్రంలో దాళ్వా పంటకు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే నీటి ఎద్దడి పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ముందుగా ఆకుమడిని సిద్ధం చేసుకోవాలని అన్నారు. డిసెంబర్ 15 లోగా ఆకుమడులు పూర్తి కావాలని, డిసెంబర్ 31 లోగా నాట్లు పూర్తి చేయాలని రైతులకు వివరించారు. ఆకుమడి వేసి నాట్లు వేయడం ఆలస్యం అవుతుందని భావిస్తే, పొలంలో నేరుగా వెదజల్లే పద్ధతిని చేపట్టాలని సూచించారు. మండలంలోని కేపీ పాలెం, రామన్న పాలెం, పడమటి పాలెం గ్రామాల్లో కూడా ఈ తరహా సమావేశాలు నిర్వహించారు. కార్యక్రమంలో పడవల సత్యనారాయణ, ఇంజేటి కుటుంబరావు, కొత్తపల్లి సూరిబాబు, ఇంజేటి ప్రకాషరావు తదితరులు పాల్గొన్నారు.

పంచారామ బస్సు సర్వీసులను వినియోగించుకోవాలి

నరసాపురం: కార్తీకమాసం నేపథ్యంలో నరసాపురం బస్టాండ్ నుంచి పంచారామక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామని నరసాపురం ఆర్టీసీ డిపో మేనేజర్ ఎస్.సుబ్బన్నరెడ్డి చెప్పారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆర్టీసీ కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ నెల 26, వచ్చే నెల 3,10 తేదీల్లో సోమవారాల్లో పంచారమ క్షేత్రాల్లో దర్శనాలు చేసుకునే విధంగా బస్సులు తిప్పుతున్నామని చెప్పారు. ఈ నెల 19న కూడా బస్సులు తిప్పామని, ప్రయాణికుల నుంచి మంచి స్పందన వచ్చిందని చెప్పారు. అలాగే శబరిమల యాత్రీకులకు అద్దె ప్రాతిపదికన బస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. వివరాలకు డిపో మేనేజర్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలి



పెనుగొండలో విద్యుత్ సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రం స్వీకరిస్తున్న చైర్మన్ సత్యనారాయణ

పెనుగొండ: విద్యుత్ సమస్యలపై వినియోగదారులు వారి సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని సీజీఆర్‌ఎఫ్ చైర్మన్, విశ్రాంత న్యాయమూర్తి బి.సత్యనారాయణ అన్నారు. శుక్రవారం పెనుగొండ విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద నిర్వహించిన విద్యుత్ సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ పట్నం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఇప్పటి వరకూ 524 ఫిర్యాదులు స్వీకరించినట్లు తెలిపారు. వీటిలో 402 పరిష్కరించినట్లు వివరించారు. విద్యుత్ సేవా లోపాలపై 56 శిబిరాలు ఏర్పాటు చేసి రూ.5.40 లక్షలు నష్టపరిహారం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు వి.జనార్దనరావు, డాక్టర్ ఆర్.సురేంద్రకుమార్, నరసాపురం ఈఈ బి.సురేష్‌కుమార్, ఏడీఈ కె.రాంబాబు, నోడల్ అధికారి ఎం.ఝాన్సీ, ఏఈ ఎ.సంజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

యలమంచిలి: యలమంచిలి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ రావూరి వెంకటరమణ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ చివటం త్రిశూలపాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు. సమావేశంలో మండలంలోని అన్ని శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను సమీక్షించడంతోపాటు వాటి ప్రగతిపై చర్చ ఉంటుందన్నారు. 2023-24 సవరణ బడ్జెట్, 2024-25 బడ్జెట్ అంచనాలను సమావేశంలో వివరించి, తీర్మానం చేస్తామని ఆయన వివరించారు. మండల పరిషత్ సభ్యులు, సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు.